# పిచ్చి రాధ

"ప్రమద"

"అతను సందుమలుపు తిరుగుతున్నాడు. అవును! ప్రతిసారి తిరుగుతాడు. అతనెవరు? అతన్ని చూస్తే నాకెందు కింత ప్రేమ?" అనుకుంది రాధ. రాధ వకీలు కామేశ్వర రావుగారి కూతురు. ఇంటర్మీడియట్ పాసయింది. ఇక చదువుదామనుకున్నా తల్లి కిష్టములేక పోవటమువలన ఆగింది చదువు.

ఇన్నాళ్లు రాధ మామయ్య దగ్గిర ఉండి చదివింది. ఆయనకు పిల్లలు లేరు. రాధ అంటే ప్రేమ. అందుకని స్కూలు ఫైనలు పేసవగానేవచ్చి తీసికెళ్ళాడు.

రాధవచ్చి షుమారు పదిహేను రోజులయింది. ఈ పదిహేను రోజుల్లో ప్రతిరోజు అతన్ని చూస్తుంది. అతనెవరో తెలియదు? కాని రాధకి అతను ఆత్మీయుడుగా కనపడ్డాడు.

తనకి తెలియకుండానే ప్రేమించింది. అతను కనీసము తనవేపైనచూడడు. ప్రతిరోజు ఆశగా అతనివంక చూస్తుంది. అతనొక్కడే తలవంచుకొని పోతాడు. అతనిపక్కన సాధారణంగా స్నేహితులుండరు.

ఓ రోజు ధైర్యముచేసి అడిగింది రాధ "ఏమండీ! మీ దగ్గర ఏమన్నా పుస్తకాలుంటే ఇస్తారా? మళ్ళీ సాయంత్రము ఇచ్చేస్తాను. ఏం తోచటంలేదు."

"దానికేం" అంటూ ఓ పది పత్రికలేవో తెచ్చాడు వాటిలో కనీసము ఒకటీ చదవలేదు! సాయంత్రము ఇచ్చేస్తూ, "థాంక్స్. మీ పేరు?" అంది. "కృష్ణమూర్తి" అన్నాడు అతడు. "వస్తానండి" చెప్పివెళ్ళిపోయాడు.

"అబ్బ! ఇంకొంచెముసేపుంటే బాగున్ను." అనుకుంది రాధ.

ఆ మర్నాడు అతను మరో అందమైన అమ్మాయితో వెళుతున్నాడు. రాధ చాలబాధపడింది. "ఆ అమ్మాయి ఎవరో? అతను, ఆ అమ్మాయి ఉత్సాహంగా నవ్వుకుంటూ పోతున్నారు. వాళ్ళిద్దరూ భార్యభర్తలే!" అనుకుంది.

గబ గబ రూములోకివచ్చింది. డ్రాయరు ముందర కూర్చుని దీర్ఘంగా ఆలోచిస్తున్నది. "తనది భగ్నప్రేమ. తను అంతగా అతన్ని ప్రేమిస్తుంటే అతను మరొక యువతితో! సహించలేను." అనుకుంది రాధ.

"ఓ రాధమ్మ, కృష్ణుణ్ణి తరువాత తలచుకుందువు గాని ఇటుచూడు" అన్న తండ్రి పిలుపు విని ఉలిక్కిపడింది. కళ్ళు తెరిచి చూసింది.

"అన్నయ్య అరే! ఎప్పుడొచ్చేశావు?" అంది

"ఇప్పుడే! వాడొచ్చిందికూడ తెలిదన్నమాట" తండ్రిమాటవిని జవాబు చెప్పలేక ఊరుకుంది.

---

(51-వ పేజి తరువాయి)

పరిస్థితిని చూసేసరికి నామనసు మారిపోయింది. నాకు రేడియో అక్కరలేదు. నన్ను క్షమించమని మామగారిని వేడుకొంటాను. ఇప్పుడు ఎదుటవారి కష్టమంటే ఏమిటో అర్థమయింది నిర్మలా!" అన్నాడు రామం గాద్గదికంగా. రామంలోకల్గిన యీ మార్పును చూసి నిర్మల ఆశ్చర్యపోయింది. "ఇదంతా నా అదృష్టం!" అంది ఆనంద భాష్పాలు రాలుస్తూ.

అన్నయ్య, నాన్న గదిలోంచి వెళ్ళారు.

అరే, అన్నయ్య ఎవర్నో పిలుస్తున్నాడే!

వాకిట్లోకి వెళ్ళింది. అన్నయ్య కృష్ణ మాట్లాడుకుంటున్నారు.

"ఈ అమ్మాయి ఎవరోయ్?" అన్నయ్య ప్రశ్న

రాధ ఆత్రంగ వింటున్నది.

"మా చెల్లెలోయ్. నా దగ్గర రెండు నాళ్ళు ఉంటానికొచ్చింది" అన్నాడు అతను.

"నువ్వు రూములో ఉంటున్నావా?" అన్నయ్య ప్రశ్నకు

"అవును" జవాబు ఇది.

"అయితే మా చెల్లెలును పంపుతాను. ఏదైన చెప్పవోయ్"

"మీ చెల్లెలా?" అన్నాడు అతను.

"అవును. రాధ." అన్నాడు అన్నయ్య.

వాళ్ళిద్దరు నిష్క్రమించారు.

రాధ అన్నయ్యతో సంగతంతా చెప్పింది.

అన్నయ్య పక పక నవ్వేడు.

తరువాత కృష్ణకి, రాధకు పెళ్ళయిపోయింది.

రాధ పడుకోబోయేటప్పుడనుకునేది.

"ఆనాడు నిజంగా విషం తింటే?" అనుకున్నప్పుడల్లా ఆమె వళ్ళు ఝల్లుమనేది.

"అబ్బ! ఎంత బాగుంది కథ" అనుకుంది రాధ.

"ఎవరో అచ్చంగా మా కథ"

టైము ఆరయింది.

"ఇక సినిమా ఛాన్సు లేదుగా!" అనుకుని లోపలికెళ్ళింది.

కృష్ణ నెమ్మదిగా ఉప్మా తింటున్నాడు.

"ఎప్పుడొచ్చారండి!" అంది. అతను ఎలా తనకు తెలియకుండా వెళ్ళాడా అని ఆశ్చర్యపడుతు.

"అవును, నేను కథ చదువుతున్నాను." అని తృప్తి పడింది.

"ఏది ఆ కథ! అంతగా దాంట్లో మునిగావ్ నన్ను చదవనియ్." అన్నాడు.

"ఎందుకులేండి" అంది. "అన్నట్టు సినిమా?"

"లేదు"

"ఎందుకని!"

"తైలము లేదు."

"మీ దగ్గర ఎప్పుడుంది?"

"ఎల్లుండేళ్దాము?"

"అహా! ఇంకో సంవత్సరానికి సరేనా?" కోపంగ.

"సరే" అని తలఊపాడు కృష్ణ

రాధ విసురుగ ఆ గదిలోంచి వెళ్ళిపోయింది.

మర్నాడు మధ్యాహ్నము కృష్ణకి ఓ చిన్న బుక్ పోస్టు వచ్చింది. దాంతో పదిరూపాయల మనీయార్డరు వచ్చింది రెండు తీసుకుని, లోపలి పత్రిక తీసేసరికల్లా ఓ చిన్న కాగితము ముక్క కింద పడింది.

"మీరు వ్రాసిన కథకు" అని ఉంది.

"అయితే కృష్ణ అన్న పేరుతో వ్రాస్తున్న కథలు ఈయనవేనా?" అనుకుంది ఆశ్చర్యంగా!

ఆ రాత్రి ఇద్దరు సినిమాకెళ్ళారు.

కేసరిగారి

శ్రీ ఫలాది పానకం

గర్భమునందు, నోటియందు మేహజబ్బులవల్ల, యితర కారణములవల్ల పుండగుట, చీము నెత్తురుతో మలము వెలువడుట, నీళ్ల విరేచనములను నివారించును. గ్రహిణిజబ్బులు, అతిసారము, కడుపునొప్పితోకూడిన జిగట విరేచనములను నమ్మకముగా కుదుర్చును.

వెల రు. 1.60

కేసరి కుటీరం ప్రైవేట్ లిమిటెడ్

మద్రాసు — 14.